ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 159 | పేజీలు: 5 | వెల: రూ.3/- | మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## ప్రజా పాలన దినోత్సవంగా సెప్టెంబరు 17

### ప్రతి ఏటా వేడుకల నిర్వహణకు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): ప్రజా పాలనా దినోత్సవంగా సెప్టెంబరు 17వ తేదీని ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం గెజిట్ జారీ చేసింది. 1948, సెప్టెంబరు 17న తెలంగాణలో రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు గెజిట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఇక ప్రతి ఏటా సెప్టెంబరు 17న ప్రజా పాలనా దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## మీ ఫాంహౌజుల్లో

# జిల్లేళ్లు మొలిపిస్తా



పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే

సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు

రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది

పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా

రాజీవ్ విగ్రహాన్ని తొలగించే దమ్ముందా

రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సీఎం రేవంత్ ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే

..మిగతా 2లో

## 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

### 2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల

### గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి



గాంధీనగర్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు

..మిగతా 2లో

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినెట్ కమిటీ

వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

2

## రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా హామీలు

### కాశ్మీర్‌లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



శ్రీనగర్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తోంది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కలిసి ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్.. ఓటర్లను ఆకట్టు కొనేందుకు పలు హామీలతో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. శ్రీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేడా, పీసీసీ అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా మేనిఫెస్టోను

..మిగతా 2లో

## రిజర్వేషన్లపై రాహుల్ వ్యాఖ్యల దుమారం

### నాలుక కోసిన వారికి 11 లక్షల బహుమానం

### ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యే గైక్వాడ్ సంచలన వ్యాఖ్యలు



ముంబై, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్న క్రమంలో ఇప్పటి నుండే ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ షూరు అయ్యింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై శివసేన (ఏక్‌నాథ్) ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ

..మిగతా 2లో



## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

### జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు

ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): గణెళిశ్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శిం చుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండ పాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబా టులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత

..మిగతా 2లో

## ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు

### రేవంత్‌ను కలిసి చెక్కు అందించిన చిరంజీవి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): వరద బాధితుల సహాయార్థం పలువురు ప్రముఖులు సాయం అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ నటుడు చిరంజీవి రూ. 50 లక్షలు విరాళం ఇచ్చారు. రామ్ చరణ్ తరఫున మరో రూ.50లక్షలు అందజేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌ను కలిసి చెక్కులను ఇచ్చారు. అమర్ రాజా గ్రూప్ తరఫున సీఎం సహాయనిధికి మాజీమంత్రి గల్లా అరుణ కుమారి రూ.కోటి విరాళం, సినీ నటులు అలీ రూ.3 లక్షలు, విశ్వక్ సేన్ రూ.10లక్షలు అందజేశారు. సినీ నటుడు సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, గరుడపల్లి ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చారు.



## ప్రపంచ ఫార్మా బ్రాండ్‌గా హైదరాబాద్

### జీనోమ్ వ్యాలీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జినోమ్ వ్యాలీలోని పరిశ్రమల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 30,40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం, సకల వసతులు కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సోమవారం లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే

..మిగతా 2లో



## తదుపరి ఢిల్లీ సీఎం ఎవర్నదానిపై చర్చ

### కేజ్రీవాల్ రాజీనామా నిర్ణయంతో ఉత్కంఠ

### పార్టీలో పలువురు ప్రముఖుల పేర్లపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ రాజీనామా ప్రకటనతో ఇప్పుడు తదుపరి ఢిల్లీ సిఎం ఎవరన్న చర్చ మొదలయ్యింది. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మక స్థుడు ఎవర్న చర్చ మొదలయ్యింది. ఇది నాకు నేను విధించుకునే అగ్నిపరీక్ష. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా' అంటూ ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పదవి కాలం కొన్ని నెలలు మాత్రమే ఉన్నప్పటికీ.. కీలక అంశాలపై పార్టీ వైఖరిని స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఆప్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ శ్రేణుల్లో విస్తృత ఆమోదం ఉన్న నాయకుడు లేదా నాయకురాలని సీఎం పదవికి ఎంపిక చేయాలని నాయకత్వం చూస్తోంది. దీంతో కేజీవ్రాల్ వారసుడు ఎవరు? ఆయన జైల్లో ఉన్నంతకాలం ప్రభుత్వాన్ని, పార్టీని చక్కబెట్టిన మహిళా మంత్రి, పార్టీ సీనియకురాలు అతిషిని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తారా?. లేక ఇంకెవరికైనా బాధ్యతలు అప్పగిస్తారా?.. ఇలా అనేక ప్రశ్నలు రాజకీయవర్గాల్లో చక్కర్లు

..మిగతా 2లో

# మీ ఫాంహౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా

మొదటి పేజీ తరువాయి...

గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉ ఒండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాడిదలకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అని దుయ్యబట్టారు. మీ ఫామ్ హౌజ్‌లలో జిలలెళ్లు మొలిపిస్తానని చురకలు అంటించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెబుతున్నా.. వెయ్యి ఎకరాల్లో తండ్రి ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడు.. కొడుకు వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడని అన్నారు. సొంత విగ్రహం పెట్టుకునేందుకు సెక్రటేరియట్ ముందు స్థలాన్ని పెట్టుకున్నాడు అని తెలిపారు. 'ఎవడొస్తాడో రండిరా.. టైమ్ చెప్పండి.. ఎవడు వస్తాడో చూస్తా.. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము? సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము..' అని అన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌కు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్మెంట్ జరుగుతుంది.. అర్థం కావడానికి కొంత సమయం పడుతుందని



విమర్శించారు. కాలకేయ ముఠా గ్రామాల మీద పడుతుంది.. కొంతమంది మిడతల దండును మన ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నరు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మిడతల దండును తరిమికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్య్రం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్య్రం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యతా తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?'అని అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా?గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా?గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? 'అని సీఎం ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ,దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆగస్ట్ 20న రాజీవ్‌గాంధీ జయంతి రోజున సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో విగ్రహాన్ని ఆవిష్కరింప జేయాలని ప్రభుత్వం భావించింది. కానీ.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత ప్రభుత్వం భావించింది. అయితే, తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సింది సెక్రటేరియెట్ బయట కాదని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. సచివాలయం లోపల ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఇటీవలి భూమి పూజ కూడా చేశారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఒకవైపు దేశానికి ప్రధానులుగా పనిచేసిన ఇందిరా గాంధీ, పీవీ విగ్రహాలు వరుసగా ఉండటంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అటు అమరవీరుల చిహ్నాం, సెక్రటేరియెట్ మధ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

### విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ
### వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

## రిజర్వేషన్లపై రాహుల్ వ్యాఖ్యల దుమారం

మొదటి పేజీ తరువాయి...

నాలుక కోసిన వారికి రూ.11 లక్షలు ఇస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఇటీవల రెండు రోజుల పాటు అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. అమెరికా టూర్‌లో రాహుల్ గాంధీ రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ రిజర్వేషన్లను అంతం చేయడం గురించి మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు రిజర్వేషన్లపై కాంగ్రెస్ అసలు రూపాన్ని బయటపెట్టాయని ధ్వజమెత్తారు. అణగారిన వర్గ ప్రజలకు గాంధీ వ్యాఖ్యలు అతి పెద్ద ద్రోహమని మండిపడ్డారు. ఓ వైపు మరాఠాలు, ధన్‌గర్లు, ఓబీసీలు వంటి వర్గాలు రిజర్వేషన్ల కోసం పోరాడుతుంటే.. రాహుల్ గాంధీ మాత్రం రిజర్వేషన్లు అంతం చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆలోచిస్తోన్న రాహుల్ గాంధీ నాలుక కత్తిరించిన వారికి రూ.11 లక్షలు ఇస్తానని ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఎప్పుడు రాజ్యాంగ పుస్తకాన్ని చూపించి బీజేపీ దానిని మారుస్తుందని తప్పుడు ప్రచారం చేశారని.. కానీ దేశాన్ని 400 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాలని యోచిస్తున్నది కాంగ్రెస్ పార్టీనే అని గైక్వాడ్ విరుచుకుపడ్డారు. ఇదిలా ఉంటే, గైక్వాడ్ కామెంట్స్ మహా పాలిటిక్స్?ను వేడెక్కించాయి. సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేసింది. అయితే, మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. గైక్వాడ్ వ్యాఖ్యలను తాను సమర్థించనని పేర్కొన్నారు.

## తదుపరి ఢిల్లీ సీఎం ఎవర్నదానిపై చర్చ

మొదటి పేజీ తరువాయి...

కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ఉన్నవారంటూ కొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. విద్యాశాఖతో పాటు పలు కీలక శాఖలను నిర్వహిస్తున్న మంత్రి అతిషి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ఆమె చదువుకున్నారు. ఢిల్లీలో పాఠశాలల్లో విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి ఆప్ ప్రభుత్వం చేసిన కృషిలో ఆమె కీలకంగా వ్యవహరించారు. కల్కాజీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆమె ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్ సిసోడియా అరెస్ట్ అయ్యాక ఆమె మంత్రి అయ్యారు. సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా జైలులో ఉన్నప్పుడు ఆమె పార్టీని నడిపించారు. ఆగస్టు 15న ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్య దినోత్సవ కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేందుకు అతిషిని కేజ్రీవాల్ ఎంచుకున్నారు.మంత్రి సౌరభ్ భరద్వాజ్ కూడా ఢిల్లీ సీఎం రేసులో ఉన్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రభుత్వ ప్రభుత్వంలో విజిలెన్స్, హెల్త్ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. లిక్కర్ పాలసీ కేసులో సిసోడియా అరెస్టయిన తర్వాత ఆయన కూడా మంచి పేరు పొందారు. గతంలో భరద్వాజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేశారు. ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అగ్రనేతలు జైలులో ఉన్నప్పుడు పార్టీని చక్కబెట్టిన కీలక నేతల్లో ఈయన కూడా ఉన్నారు.ఆప్ జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న రాఘవ్ చద్దా పేరు కూడా సీఎం రేసులో వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్టీ కీలక నేతల్లో ఒకరిగా ఆయన గుర్తింపు ఉంది. కెరీర్ పరంగా గతంలో ఆయన చా÷-టర్గ÷డ్ అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆప్ ప్రారంభమైన నాటి నుంచి ఆయన పార్టీలో కొనసాగు తున్నారు. గతంతో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు. పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పార్లమెంట్‌లో కీలక సమస్యలపై గళం విప్పుతారని ఆయనకు మంచి గుర్తింపు ఉంది. పార్టీ సీనియర్ నాయకుడైన కైలాష్ గెహ్లాట్ పేరు కూడా సీఎం రేసులో ఉన్నవారి జాబితాలో వినిపిస్తోంది. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. ఢిల్లీలోని ఆప్ సీనియర్ నాయకుల్లో ఆయన ఒకరిగా ఉన్నారు. రవాణా, ఆర్థిక, గృహ వ్యవహారాలు వంటి కీలకమైన శాఖలను ప్రస్తుతం మంత్రిగా నిర్వర్తిస్తున్నారు. 2015 నుంచి ఢిల్లీలోని నజాఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు రెండింటిలోనూ ప్రాక్టీస్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. 2005-2007 మధ్య హైకోర్టు బార్ అసోసియేషన్‌లో మెంబర్ ఎగ్జిక్యూటివ్‌గా కూడా పనిచేశారు.ఢిల్లీ సీఎం పీఠం రేసులో ఆప్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్న సంజయ్ సింగ్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. 2018 నుంచి ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్లమెంట్‌లో పలుమార్లు ఆకట్టుకునేలా ప్రసంగాలు చేశారు. ఆప్ ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కీలక సమస్యలపై పార్టీ వైఖరిని మీడియాకు తెలియస్తుంటారు. నిత్యం మీడియా చర్చల్లో పాల్గొంటుంటారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈయన కూడా అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...



వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణెళిష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు. అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక అధికారులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంగళవారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఈరోజు ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మహాగణపతి వద్దకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. సోమవారం బడా గణెళిష్ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లును పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణెళిష్ వద్దకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెను తిరిగారు. మరోవైపు ట్యాంగ్‌బండ్ వద్ద గణెళిష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. హుస్సేన్ సాగర్ చుట్టూ భారీగా క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ మె?త్తంగా 31 క్రేన్లు ఏర్పాటు అయ్యాయి. క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది.

## రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా హామీలు

మొదటి పేజీ తరువాయి...

విడుదల చేశారు. రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా పలు హామీలు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే.. అన్ని పంటలకు బీమా కల్పించడంతో పాటు కిలో యాపిల్‌కు కనీస మద్దతు ధర రూ.72 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. భూమిలేని, కౌలుదారులకు ఏడాదికి అదనంగా 4వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న భూమిలేని రైతులకు 99ఏళ్ల లీజును కూడా ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. అర్హులైనవారికి నెలకు రూ.3500 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం. రైతులకు 100 శాతం సాగునీరందేలా అన్ని జిల్లా స్థాయి నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.2,500 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తాం' అని హామీ ఇచ్చారు. మరోవైపు, జమ్మూ కశ్మీర్‌లో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 18న తొలి విడత పోలింగ్ జరగనుండటంతో ఆ నియోజకవర్గాల్లో ప్రచారం నేటితో ముగిసింది. మొత్తం 90 స్థానాలకు గాను దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్, పుల్వామా, షోపియన్, కుల్గాం జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు మొదటి దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. రెండో దశలో 26 స్థానాలకు, మూడో దశలో మిగిలిన 40 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## ప్రపంచ ఫార్మా బ్రాండ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

విధంగా పరిశ్రమలను ప్రారంభించాయన్నారు. ప్రపంచ ఫార్మా దృష్టిని ఆకర్షించేందుకు జినోమ్ వ్యాలీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందుకే, ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే విషయమై చర్చించామన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికత చుట్టూ రాష్ట్రాభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్‌కు రావాలని డిప్యూటీ సీఎం కోరారు.

## తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందే భారత్ రైళ్లు

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం-సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖపట్నం, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయ్‌పుర్-విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దీంతో పాటు నాగ్‌పుర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభించారు. సికింద్రాబాద్-నాగ్‌పుర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. దుర్గ్-విశాఖపట్నం (20829) వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు(గురువారాలు మినహా) 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-దుర్గ్ (20830) వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు (గురువారాలు మినహా) 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. వందేభారత్ రైళ్ల ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు తన ప్రవర్తించిన తీరును గుర్తు చేసుకున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయన్నారు. అయితే, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయి. ఎంతో అవమానించాయి. అయితే.. ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నా. 100 రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తి చేయడంపైనే దృష్టి సారించచాననని తెలిపారు. దేశాభివృద్ధి కోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదు. విదేశాల్లోనూ మన అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరిగాయి. ఈ వంద రోజుల్లో రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చాం. వేగంగా ఆ పనులు చేపడతాం. గ్రామ, పట్టణ ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. ఒకవైపు దేశంలోని ప్రతి పౌరుడు ప్రపంచంలో భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్ కావాలని కోరుకుంటుంటే.. మరోవైపు కొంతమంది మాత్రం తప్పుడు పనులు చేస్తూ.. దేశ సమైక్యతపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఈ శతాబ్దం మన దేశానికి బంగారు కాలమని.. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

# గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలి: కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి





విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా ఆయా మండపాల నిర్వాహకులు నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మైలర్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. "గణేష్ నవరాత్రి ఉత్సవాలను" పురస్కరించుకొని తోకల శ్రీనివాస్ రెడ్డి గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... నిమ్మజ్జనానికి సిద్ధమవుతున్న గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి చల్లని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు.





హాపీ హెూమ్స్ కాలనీ లోని స్వాగత్ డిలైట్ అపార్ట్ మెంట్‌లో జరిగిన వినాయక నవరాత్రి వేడుకలలో పాల్గొన్న అపార్ట్ మెంట్ వాసులు

## డీసీఎం రివర్స్ చేస్తుండగా చక్రాల క్రింద పడి బాలుడు మృతి




మరణించిన కుమారుడు విగ్నేష్ తో తండ్రి కృష్ణ

బుద్వేల్, సెప్టెంబర్16(ప్రభాత ఉదయం): తండ్రి డీసీఎం నడుపుతు వెనుకాలకు రివర్స్ చేస్తుండగా చక్రాల క్రింద కుమారుడు పడి మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం కిస్మత్ పూర్ లో జరిగింది. రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కర్నూల్ కు చెందిన కృష్ణ కుటుంబ తో కలసి బ్రతుకు దేరువు కోసం నగరానికి వచ్చి కిస్మత్ పూర్ లో ఉంటున్నారు. స్థానికంగా ఇటుకలు తయారు చేసే పరిశ్రమ లో పనిచేస్తున్నాడు సోమవారం కూతురు పుట్టిన రోజు ఉండటం తో ఇటుకల లోడ్ త్వరగా డెలివరీ చేసి వద్దామని అనుకున్నాడు. అందులో భాగంగా డీసీఎం ను రివర్స్ చేస్తుండగా వెనుకాల ఆడుకుంటున్న కుమారుడు విగ్నేష్ ( 3) పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో విగ్నేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు లడ్డును కైవసం చేసుకున్న ఎస్ కమల్ కిషోర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో గల ప్రగతి కాలనీ ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద లడ్డు వేలం పాట వేశారు. ఈ వేలం పాటలో కాలనీ కి చెందిన ఎస్ కమల్ కిషోర్ 2 లక్షల 26 వేల రూపాయలకు కైవసం చేసుకున్నాడు.

## కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ లడ్డు కైవసం చేసుకున్న సాక్షి జోన్ఇంచార్జ్ బుడిగెల బాబురావు




బండ్ల గూడ,సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డును రాజేంద్రనగర్ జోన్ సాక్షి ఇంచార్జ్ బుడిగెల బాబురావు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని మండప నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా సాయంత్రం మండప ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో కాలాని నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 55 వేల రూపాయలకు బాబురావు లడ్డును సొంతం చేసుకున్నారు ఈ సందర్భంగా మండపనిర్వాహకులు బాబురావు దంపతులను ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం కలశం ను వేలం వేయగా బస్తి లోని భక్తుడు రమేష్ 15వేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమజ్జన ఊరేగింపును నిర్వహించారు భక్తి గీతాలు పాడుతూ నృత్యాలు చేస్తూ భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ పత్తి కుంటలో గణనాథుని నిమజ్జనం చేశారు

## కాటేదాన్‌లో లడ్డును 1,19,500 వేలంలో కైవసం చేసుకున్న ప్రవీణ్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) కాటేదాన్ ఎన్జీవోస్ కాలనీ ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు వద్ద సోమవారం లడ్డూ వేలం జరిగింది. ఈ లడ్డును కోకపేట్ చెందిన వధ్యాల ప్రవీణ్ రెడ్డి వేలంలో119500 కైవసం చేసుకున్నాడు.



లడ్డు కైవసం చేసుకున్న ప్రవీణ్ రెడ్డి



సిస్టర్ షారోన్ జ్యోతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కుటుంబ సభ్యులు, బంధువులు

## ఘనంగా సిస్టర్ షారోన్ జ్యోతి జన్మదిన వేడుకలు

బుద్వేల్, సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) సిస్టర్ షారోన్ జ్యోతి జన్మదిన వేడుకలు సోమవారం అత్తాపూర్ నందనవనం అపార్ట్ మెంట్ లో ఘనంగా జరిగాయి. తల్లి బత్తుల షాలిని డేవిడ్ రాజు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో సిస్టర్ విజయ, బ్రదర్ మనోజ్, రవి, డానియెల్ కుటుంబ సభ్యులతో పాటు బ్రదర్ రంజిత్ లు పాల్గొన్నారు. సిస్టర్ షారోన్ జ్యోతి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న షారోన్ జ్యోతి

## మణికొండ అల్కాపురి కాలనీలో లడ్డు వేలంపాటలో పాల్గొని కొద్దిసేపటికే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



గండిపేట్,సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) మణికొండ అల్కాపురి కాలనీలో విషాదం చోటు చేసుకుంది.గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాటలో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆకస్మికంగా మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే...శ్యామ్ ప్రసాద్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రాత్రి అల్కాపురి టౌన్ షిఫ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిన లడ్డు వేలంలో ఉత్సాహంగా పాల్గొన్నాడు.రూ.15 లక్షల వరకు లడ్డు వేలం పాట పాడి,గణనాథుడి మండపం వద్ద నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపినట్లు స్థానికులు తెలిపారు.కాగా,ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే గుండెపోటుతో శ్యామ్ ప్రసాద్ మృతి చెందాడు. శ్యామ్ ప్రసాద్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## లడ్డును వేలం పాటలో 57 వేలకు దక్కించుకున్న అనిల్ కుమార్ గుప్తా

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీ లొ శ్రీనివాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి లడ్డును మధుబన్ కాలనీ నివాసి రాజ్ కుమార్ రెడ్డి 99999 రూపాయలకు కైవసం చేసుకున్నాడు.అదే కాలనీకి చెందిన మరో లడ్డును57వేలకు అనిల్ కుమార్ గుప్తా వేలంపాట లో కైవసం చేసుకున్నాడు.



మధుబన్ కాలనీలో 99999 వేలకు లడ్డు కైవసం చేసుకున్న రాజ్ కుమార్ రెడ్డి



## విఘ్నేశ్వరుని చల్లని చూపుతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధి పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 4 బి బ్లాక్, 7సీ బి బ్లాక్,11బి బ్లాక్,18సీ బ్లాక్ రోడ్డులలో స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సోమవారం పాపి రెడ్డి నగర్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, నాయకులను వినాయక మండప నిర్వాహకులు పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారిని ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, రాజనరసింహ రెడ్డి, వీరన్న, కర్ల తిరుపతి రెడ్డి, రమేష్ యాదవ్, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, సునీల్, వెంకటేష్ మేస్త్రీ, వెంకట్ రెడ్డి, వీరబాబు, అమర్నాథ్, ఎల్లారెడ్డి, సురేష్, లక్మరెడ్డి, శ్రీను మేస్త్రి, యాదగిరి మేస్త్రి, మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రోడ్ల మహేందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, మల్ల రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయి బాబా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, శ్రీ కాంత్, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, కరుణ శ్రీ,పద్మ, సులోచన, నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పత్తి కుంటను సందర్శించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

బుద్వేల్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ పత్తి కుంట ను సోమవారం సీపీ అవినాష్ మహంతి సందర్శించారు. నిమజ్జన ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 7000 మంది పోలీసులు భద్రతఏర్పాట్లు ఏర్పాటు చేశామని అన్నారు కమిషనరేట్ పరిధిలోని 30 చెరువులు నిమజ్జనాలకు ఏర్పాటు చేశామని తెలిపారు. 14000 మండపలను పోలీసుల అనుమతి పొందాయన్నారు. నిమజ్జన ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలించేందుకు ఈరోజు పత్తికుంట పరిశీలించడం జరిగిందని అన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలుచోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన భద్రతఏర్పాట్లతో మున్సిపల్ అధికారులతో సమన్వయంతో కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, రాజేంద్రనగర్ సర్కిల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఈ ఈ వి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పత్తి కుంటను సందర్శించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి



పత్తి కుంట వద్ద సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

# నీరాజనం, నిమజ్జనం ఒక్కచోటే

హైదరాబాద్, సెప్టెంబరు 16(ప్రభాత ఉదయం)దమ్మాయి గూడ లోని అంజనాద్రినగర్ కాలనీ నెలకొల్పిన విఘ్నేశ్వరుడిని మండపం దగ్గర ఒక నీళ్ల తొట్టి ఏర్పాటు చేసి నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు విఘ్నేశ్వరుడికి వివిధ రూపాల్లో పూజ లు ఘనంగా మండపం ఆవరణలో పందిళ్లు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు అన్నదాన కార్యక్రమం.. కాలనీల్లో మామూలుగా జరిగేవే కానీ చివరాఖరికి జరిగే నిమజ్జనం మాత్రం మా అంజనాద్రినగర్ కాలనీలో విభిన్నంగా జరిగిందన్నారు. చవితి వేడుకల్లో ఇళ్లలో ప్రతిష్టించే మట్టి వినాయక విగ్రహాలను చివరికి ఇంట్లో బక్కెట్లలో నిమజ్జనం చేయడం, ఆ పవిత్ర జలాలను తులసి కోటలోనో, మొక్కలకో వేయడం చాలామంది చేస్తున్నదే. మేము కూడా చాలా కాలంగా ఈ పద్ధతినే అనుసరిస్తున్నాం. అంజనాద్రినగర్ కాలనీలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. లారీలో ఊరేగింపులు లేవు. ట్రాఫిక్ ఇబ్బందులు లేవు. చెరువుల కాలుష్యాలు లేవు. ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు లేవు. కానీ.. అదే భక్తి పారవశ్యం ఉంది. అదే కోలాహలం ఉంది. అదే సందడి ఉంది.అదే కలివిడితనం ఉంది. నిమజ్జనం పూర్తయ్యాక ఆ పవిత్ర జలాలను కాలనీవాసులు తమ ఇళ్లకు పట్టుకువెళ్లి తులసికోటలో వేశారు, మొక్కలకు పోశారు. Eco friendly, Lake friendly అనే ధ్యేయంతో ఈ ఏడాది వినాయక చవితి వేడుకలు వినూత్నంగా జరిపించిన అంజనాద్రినగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులైన ధరణి, మహేష్, రవి, బలరాం ,మహేందర్, కమలాకర్, మధు మూల, మధు పాల, సంజయ్, సాయి సుబ్రహ్మణ్యం, శ్రీమతులు అనిత, రోజా, మీనాక్షి లకు అభినందనలు తెలిపారు. ఈ కమిటీకి మొదటినుంచీ చివరిదాకా వెన్నుదన్నుగా నిలిచిన లిఅంజనాద్రినగర్ కాలనీ అసోసియేషన్ సారథులు నాగేశ్వరరావు, శ్రీనివాస శర్మ, సాయికిరణ్ గౌడ్ ల కృషి ఎనలేనిదని కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.






ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి

## కోటిలింగేశ్వర ఆలయంలో గణపతి నవరాత్రులు సమాప్తం

### చివరి పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి

కొత్త కోట,సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులపాటు కొనసాగాయి. సోమవారం చివరి రోజు ఆలయ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి హాజరై గణనాథుని పూజలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో గణనాథునికి పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించారు.



## భక్తిని ఐక్యతను పెంచే వినాయక నవరాత్రులు: కార్తీక్ రెడ్డి

శంషాబాద్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) వినాయక నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో భక్తితో పాటు ఐక్యత పెరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మండలంలోని నర్కుడ. చౌదర్ గూడ. కవ్వగుడ గ్రామాలలో ప్రతిష్టించిన వినాయక మండపాలలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా మండపంలో జరిగిన పూజల సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులు భక్తి మార్గంలో పయనించాలని సూచించారు. మానసిక ప్రశాంతతకు ఇది ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్. పిఎసిఎస్ డైరెక్టర్ హీరే కార్ శివాజీ. రాజేందర్.వెంకట్ రెడ్డి. భాస్కర్ . రమేష్. బుర్కుంట మహేష్. నీరటీ కృష్ణ ముదిరాజ్. అశోక్ ముదిరాజ్. మురళి. మున్నూరు కాపు సంఘం సభ్యులు బుర్కుంట గోపాల్ . బుర్కుంట సంజీవ చెంగలి సాయి కృష్ణ. నాగేష్. బల్లెపూ రాజు. జగన్. మహేష్ యాదవ్. కొమ్ము గోపాల్. కొమ్ము జంగారావు. కవ్వగూడ గ్రామస్తులు కుక్కల సుదర్శన్ ముదిరాజ్ . కాటి మురళి . ప్రశాంత్ మామిళ్ళ మల్లేష్ యాదవ్. రమేష్. ప్రేమ్ రాజ్. శ్రీధర్. ప్రభాకర్. ఆంజనేయులు. మహేష్. గణేష్. శ్రీను. జగన్. ఆచారి. ప్రభు చారి. రఘు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## కొత్తకోటలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

### మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

కొత్తకోట, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మజీద్ ల దగ్గర పట్టణ చౌరస్తాలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న మిలాద్ ఉన్ నబి, జన్మదిన సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఈద్ మిలాద్ ఉన్ నబి జన్మదిన శుభాకాంక్షలు పట్టణ ప్రజలందరికీ తెలియజేస్తున్నామని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్,జిల్లా కార్యదర్శులుపి.కృష్ణారెడ్డి, బోయేజ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మాజీ కో ఆప్షన్ సభ్యులు లతీఫ్, మీషేక్, సలీం ఖాన్, నరేందర్ రెడ్డి,అయ్యన్న, అడ్వకేట్ రాములు, షేక్ రబ్బాని, జేసీపీరాములు, బాల్ రెడ్డి, ఆఫీజ్ , ముజీబ్, ముస్తఫా,ఇజాజ్ అలీ, అలీ పాష,పాయాజ్, నవీన్,మహబూబ్ అలీ,ఆటో శాలి,తదితరులు పాల్గొన్నారు.



పథకాలతో విజేతలు

## జాతీయస్థాయి కరాటే సత్తాచాటిన కొత్తకోట

### గాడ్స్ ఆండ్ వారియర్స్ కరాటే అకాడమీ విద్యార్థి విద్యార్థినులు
### పథకాలు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించిన చీఫ్ ఆర్గనైజర్
### కొత్తకోటకు ఓరల్ ఛాంపియన్షిప్ కైవసం

కొత్తకోట, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం)కొత్తకోట గాడ్స్ ఆండ్ వారియర్స్ కరాటే అకాడమీ విద్యార్థి విద్యార్థినులు కరాటే లో సత్తా చాటరు.ఈనెల 15వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని చంద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల నిర్వహించారు. ఈ పోటీలలో కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఓన్ వారియర్స్ చోటు ఖాన్ ఇండియా చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు. ఇవే కాకుండా కొత్తకోటకు ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడ కైవసం చేసుకున్నారు. వీరిలో ఎండి ఆయాన్, అనిరుద్ ,లక్ష్మీకాంత్ రెడ్డి, నాని ,హర్షవర్దన్, బిట్టు అభిజిత్,బంగారు పతకాలు , వైశ్విక్ తేజ్ గౌడ్, అయాన్ రెడ్డి ,ఎండి నవాజ్ ,చరణ్ , హర్షవర్ధన్ గౌతమ్ బృందా పవన్ జస్వంత్ వెండి పథకాలు కైవసం చేసుకున్నారు.బాలికల విభాగంలో మేఘన లాస్య కె ఏకంబరి యోగేశ్వరి అన్విత బంగారు పతకాలు,హఫీజ్ వెండి పతకం సాధించారు. అదేవిధంగా మన కొత్తకోటకు ఓరల్ చాంపియన్షిప్ కైవసం చేసుకోవడం జరిగింది .ఈ విద్యార్థి విద్యార్థులు శిక్షనిచ్చిన జి హరీష్ యాదవ్, జాఫర్ సాదిక్, ఇంతియాజ్ ,సోను లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమోటో శాలువాలతో సన్మానించారు. ఈ విద్యార్థులు కతా స్ కుమ్మితే వెపన్స్ విభాగాలలో పాల్గొని పథకాలు సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ప్రతిభ విద్యార్థులను క్లబ్ సీనియర్ మాస్టర్స్ ఎంఎ ఇష్తార్ రఫీ ల ఖాద్రి వెంకటేష్ పరమేష్ అరవింద చారి శివరాజ్ జాంగిర్ సుమ అంజి మంజునాథ్ అభినందించారు.



## కోత్వాల్ గూడ లడ్డు నాలుగు లక్షల పదిహేను వేలు

శంషాబాద్, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కోత్వాల్ గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డును నేదునూరి జంగారెడ్డి సొంతం చేసుకున్నారు. కోత్వాల్ గూడ గ్రామంలో నవరాత్రి అనంతరం వినాయకుడి చేతిలోని లడ్డూను వేలంపాట ద్వారా నేదునూరి జంగారెడ్డి 4 లక్షల 15 వేల రూపాయలకు దక్కించుకున్నారు. మైలారదేవ్ పల్లి కార్పొరేటర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తోకల శ్రీనివాస్ రెడ్డిపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు రాజిరెడ్డి. ఉపాధ్యక్షుడు నేదునూరు సత్తిరెడ్డి. మాజీ సర్పంచ్ పగడాల శ్రీనివాస్ గౌడ్. రామ్ చందర్ యాదవ్. ఆర్ యాదయ్య. సిద్దేశ్వర గౌడ్. కృష్ణ ముదిరాజ్. అంజయ్య గౌడ్ వెంకటేష్ గౌడ్.రాజు యాదవ్. కొత్త కాపు నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప సేవలు అమోఘం

### కొత్తకోటలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప వర్ధంతి



కొత్త కోట ,సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) వనపర్తి ఎమ్మెల్యేగా అయ్యప్ప చేసిన సేవలు చరిత్రలో రికార్డు సృష్టించాయని 50సంవత్సరాల క్రితమే కొత్తకోటను అభిరుద్ది చేసి చరిత్ర సృష్టించారని పలువురు కొనియాడారు.కొత్తకోట మీదుగా జాతీయ రహదారి సాధించి..బస్టాండ్ నిర్మించి.. జూనియర్ కళాశాల,పోలీస్ స్టేషన్,కోయాక్సియల్ సెంటర్, బీడీ దవాఖానా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఈ ప్రాంత నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించి మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప రికార్డు సృష్టించి చరిత్రలో నిలిచారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప 13వ వర్ధంతి సందర్భంగా చౌరస్తాలో గల అయ్యప్ప విగ్రహానికి పార్టీలకతీతంగా నేతలు పాల్గొని పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబ సభ్యులతో పాటు..వివిధ పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బైక్ అదుపుతప్పి కల్వర్టు ఢీకొని వ్యక్తి మృతి

కొత్తకోట, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ముమ్మాళ్ళపల్లి గ్రామ సమీపంలో ని నేషనల్ హైవే44 రహదారిపై బైక్ స్ట్ మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బెంగళూరు పట్టణానికి చెందిన రోహన్(36) రైడర్ బైక్ నెం.%ఖూ03జీజు%2070, పై రెండు రోజుల కిందట బెంగళూరు నుండి హైదరాబాద్ కు వచ్చాడని సోమవారం హైదరాబాద్ నుండి బెంగళూరు కు వెళ్తున్న క్రమంలో ముమ్మళ్ళపల్లి గ్రామ సమీపంలోని రహదారిపై బైక్ అదుపు తప్పి కల్వర్టు కు వేగంగా ఢీకొనడంతో రోహన్ అక్కడికక్కడే మృతి చెందాడని పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మంజునాథరెడ్డి తెలిపారు.



## పెద్దషాపుర్ విఘ్నేశ్వరుడి లడ్డు రెండు లక్షలు

శంషాబాద్, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలోని శివ రామాంజనేయ స్వామి ఆలయంలో నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డుకు వేలం పాట నిర్వహించారు. శివ రామాంజనేయ ఆలయ చైర్మన్. మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం లడ్డువేలం పాట నిర్వహించారు. వేలంపాటలో గ్రామానికి చెందిన మంచే కృష్ణ యాదవ్ రెండు లక్షల రూపాయలతో మొదటి లడ్డు కైవసం చేసుకున్నారు. . చిన్న లడ్డును కేశంపేట నవీన్ ముదిరాజ్ 56 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప చిత్రపటానికి
నివాళులు అర్పిస్తున్న శ్రీ వేంకటేశ్వర ఐక్య కళాశాల యాజమాన్యం

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పాగాకు అయ్యప్ప సేవలు మరువలేనివి

### శ్రీ వేంకటేశ్వర విద్య కమిటీ చైర్మన్ వి గంగాధర్

కొత్త కోట,సెప్టెంబర్16(ప్రభాత ఉదయం)స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప సేవలు మరువలేనివని శ్రీ వేంకటేశ్వర విద్య కమిటీ చైర్మన్ వి గంగాధర్ కొనియాడారు. సోమవారం వనపర్తి మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప , ఐటిఐ కళాశాల చైర్మన్, వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ వర్ధంతి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో అయ్యప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కొత్తకోట మిలాద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తకోట మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం

కొత్త కోట,సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగ ప్రశాంత్,జిల్లా కార్యదర్శులు ఎన్ జె బోయజ్,పాపయ్య గారి కృష్ణారెడ్డి, కొత్తకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కొత్తకోట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు జె ఎం మీషేక్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లతీఫ్, కొత్తకోట మండల సీనియర్ నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు, కదిరే సాయిలు యాదవ్, ముజీబ్, టైలర్ రబ్బాని, టైలర్ గఫర్,ఫయాజ్, కొత్వల్ చోటు ,ఇజాజ్ ఆలీ, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు ముస్తఫా, మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ , ముస్లిం యువకులు తదితరులు అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.

# 4 వేల మంది అమరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి




గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ విలీనం అయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో తెలంగాణ వారోత్సవ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, షేక్ బందగి షోయబుల్లాఖాన్, రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ వంటి ఎందరో వీరులు పోరాటంలో పాల్గొనీ తమ జీవితాలను తెలంగాణ కోసం ధారపోశారని తెలిపారు వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారిందని దున్నేవాడికే భూమి దక్కాలని నినదించిందని అన్నారు నిజాం రాచరిక నిరంకుశ పాలన మీద తిరుగుబాటుగా మారి పెత్తందారులకు వ్యతిరేకంగా ఊర్లకు ఉర్లే ఏకమై ప్రజలు సంఘటితంగా పోరాడారని అన్నారు 4000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారని పది లక్షల ఎకరాల భూమిని రైతాంగానికి పంపిణీ చేశారని అక్రమంగా తాకట్టు లో ఉన్న భూమిని విముక్తి చేయడమే కాకుండా పశువుల పంపిణీ చేపట్టి పన్నుల వసూలను కూడా రద్దు చేశారని వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచి మహిళను నిర్ణయాలలో భాగస్వాములను చేసి రుణపత్రాలను సైతం రద్దు చేసిన ప్రపంచ చారిత్రక పోరాటామని అన్నారు జమీందారీ దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ రైతాంగ పోరాటంలో కుల పట్టింపులు కొట్టుకపోయి వివక్ష అంటరానితనం అంతమైందని అన్నారు ప్రపంచ చరిత్రలో 5 సంవత్సరాల పాటు సాగిన సుదీర్ఘ మహోన్నత పోరాటం గురించి బిజెపి వంటి మతోన్మాద పార్టీలు రెండు వర్గాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం తగదని అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు రైతాంగ పోరాట దాటికి తట్టుకోలేక నిజాం రాజు చేతులెత్తి చేసిన సమయంలో పటేల్ సైన్యాలు రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని అణిచివేశారని లేకపోతే నిజాం రాచరికం కుప్పకూలేదని ఈ మహోన్నత పోరాటంలో 4000 మంది అమరత్వం పొందగ వేలాది మంది కమ్యూనిస్టులు తమ జీవితాలను త్యాగం చేసారని ఇది ముమ్మాటికి తెలంగాణ విలీన దినమే గాని విమోచన విద్రోహ దినం కానే కాదని అన్నారు నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను బలపరిచి దున్నేవాడిదే భూమి అని నినదిస్తూ భూ పోరాటాలకు ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు రామకృష్ణ వీరేష్ రామాంజనేయులు రంగన్న నవీన్ వెంకటేష్ మహేష్ కృష్ణ వెంకటరాజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్త అవతరించిన పవిత్రమైన రోజు మిలాద్-ఉన్-నబీ

## శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శాంతిని నెలకొల్పేందుకు కారణ జన్ముడిగా మహమ్మద్ ప్రవక్త జన్మించడని, ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ అందరికి శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మిలాద్ - ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన "మిలాద్-ఉన్- నబీ"ని పురస్కరించుకుని సోమవారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్, ఎల్లమ్మబండ లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ జరుపుకుంటారని, మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను, బోధించారని, మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, నవాజ్, ఇస్మాయిల్, రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, భారత్, కైసర్, సుల్తాన్, పట్వారీ శశిధర్, ప్రభాకర్, షేక్ రెహ్మాన్, శివ, తయ్యార్, గౌస్, భీమ్ రావు, మున్న, కాళీఖ్, తకిల్, మహమ్మద్ అలీ, మోహమూద, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



రిక్షా కార్మికునికి సరుకులు అందజేస్తున్న జె ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు

# రిక్షా కార్మికునికి నిత్యావసర సరుకులు అందజేత

కొత్తకోట, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలోని 14 వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గత శుక్రవారం రాత్రి రిక్షా కార్మికుడు అశోక్ అతనిభార్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలిపోవడంతో అశోక్ స్వల్ప గాయాలతో బయటపడ్డ సంగతి విధితమే, రిక్షా కార్మికుని ఆదుకునే దిశగా సోమవారం జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు 25 కిలోల బియ్యం,గోధుమపిండి, కంది పప్పు,మంచి నూనె, సబ్బులు, ఇతర నిత్యావసరాలు కుటుంబానికి అందించి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితుడు అశోక్ మాట్లాడుతూ... ఆపదలో నిత్యవసర సరుకులు అందించిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ దాతలు, నాయకులు ప్రభుత్వం నుండి ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. ఎస్.ఆర్. ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమ రాజు, కర్ణ కుమార్, సంతోష్ రాజు, సునీల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# గద్వాలలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం)మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో ముస్లింలు మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మార్కాజి మిలాద్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షఫి ఉల్లా, సయ్యద్ ఫారుఖ్ పాష ఖాద్రి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఒంటెలపేట వీధి లో గల మస్జీద్ ఏ అన్వర్ లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం మద్యాహ్నం వరకు రెండు రోజుల పాటు జల్సా మిలాదున్ నభి మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు, కవులు, మౌలానలు పాల్గొని మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను కొనియాడారు. మత పండితులు మౌలానా సయ్యద్ షా సుల్తాన్ మొహిద్దీన్ ఖాద్రి, మిర్జాఖైరుల్లా బేగ్ ఖాద్రి, మహ్మద్ షాకీర్ అహ్మద్ ఖాద్రి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు. ఆయన మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూ చించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్ధకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎస్.జహంగీర్, బాబా తజమ్ముల్, రఫి చాంద్ పాష, బి.పాష, అమీరుద్దీన్, మహబూబ్ రఫి, చాంద్ పాష, ప్యారెమియా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



అలంపూర్ జోగులాంబ ఆలయంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

# దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, సెప్టెంబర్16(ప్రభాత ఉదయం) జోగులాంబ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగాలని ఎమ్మెల్యే విజయుడు ఆకాంక్షించారు. సోమవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బాల బ్రహ్మేశ్వర స్వామి, అమ్మవారిని దర్శించుకుని దసరా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను, గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ...ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈవోకు సూచించారు. ఈ ఐదో శక్తి పీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3 నుండి 12 వరకు జరగనున్నాయి. ఉత్సవాలను ఘనంగా వైభవంగా జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పురేందర్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, ఇన్చార్జి ఎస్ఐ భాషా, పురపాలిక వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానము కొత్తకోట నందు గణపతి లడ్డు వేలం పాట

కొత్తకోట, సెప్టెంబర్ 16(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో సోమవారం గణపతి లడ్డు వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో 19 వేల 999 రూపాయలు పాడి రుమాళ్ళ రాజకుమార్ వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్నాడు. అర్చకులు గణపతికి తుది పూజలు చేసి లడ్డును విజేతకు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్ , ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ , ఆలయ నిర్వాహకులు రుమాళ్ళవిశ్వనాథ్ , రుమాళ్ళజగధీశ్వర్ లు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయి

## అరికెపూడి పృధ్వి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) సకల విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుమారుడు అరికెపూడి పృథ్వీ గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీ లో హాస్టల్ నిర్వాకుడు ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపము వద్ద పృధ్వి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు పృధ్వి గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కుమార్, నర్సింగ్ గౌడ్, కొండలరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేపీహెచ్‌బీ కాలనీలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) కేపీహెచ్‌బీ కాలనీ లోని పలు వినాయక మండపాలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేర్ సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మహిళా నాయకురాలు రేష్మ, ఫణీంద్ర, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణ రెడ్డి, గిరి, నాయుడు, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఐద్వా బాలనగర్ మండల మహాసభ జయప్రదం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల మహాసభలు, దిల్ కుష్ నగర్ బస్తీ ఐద్వా మండల మహాసభలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో మహిళకు రక్షణ కరువైంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అడుగు అడుగున అత్యాచారాలు జరుగుతున్నాయి. 6నెలల పాప నుండి 60ఏండ్ల వారికి కూడా 75ఏండ్ల స్వాత్రంత భారత దేశంలో రక్షణ లేదు అని అన్నారు. మహిళలను రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ముందు కు నడిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళను గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ 9 మంది తో వేశారు. అధ్యక్షురాలు జి.సుగుణ, ప్రధాన కార్యదర్శి ఏ.విజయ, కోశాధికారి వి.కరుణ, ఉపాధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి రాజియా బేగం, కాజాబీ సహాయ కార్యదర్శి, మాధవిలత ఉపాధ్యక్షురాలు, మాబ్ జాన్ సహాయ కార్యదర్శి, రాణీ సహాయ కార్యదర్శి లు ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో మండల మహిళ సంఘాల లీడర్ లు పాల్గొన్నారు.




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.